

మనం
కడప | అన్నమయ్య

## ప్రొద్దుటూరును ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుగా మార్చాలనేదే లక్ష్యం : ఎమ్మెల్యే



ప్రొద్దుటూరు ఆగస్టు 6 మనం న్యూస్ :ప్రొద్దుటూరు పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నుండి శివాలయం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించి,ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని,వచ్చే ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం నాటికి ప్రొద్దుటూరును స్వచ్ఛ ప్రొద్దుటూరు చేసుకొని ప్లాస్టిక్ రహిత ప్రొద్దుటూరుగా నిర్మించుకుందామని నియోజకవర్గ ప్రజలకు పిలుపు ఇచ్చిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ తూతిక శ్రీనివాస్ విశ్వనాథం శానిటరీ ఇన్స్పెక్టర్లు,మున్సిపల్ కార్యాలయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.








# డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రజల సమస్యలపై స్పందన

### గరుగుపల్లి గ్రామంలో అర్జీలు స్వీకరించిన: టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

చిట్వేలీ ఆగస్టు 6 మనం న్యూస్ ప్రతినిధి: మండల కేంద్రంలోని మాలేమాపురం గ్రామ పంచాయతీ గరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై పలు రకాల అర్జీలను ఆయనకు అందజేశారు. ప్రజలు అందించిన ప్రతి వినతిపత్రాన్ని స్వీకరించిన ముక్కా రూపానంద రెడ్డి అప్పటికప్పుడే సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. తదుపరి రూపానంద రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామాల అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి అభిప్రాయాలు, సమస్యలు తెలుసుకోవడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి నాయకులు యువనేత రాజుకుంట నరసింహ, టిడిపి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బండారు గుండయ్య, శివప్రసాద్ రాజు, టిడిపి నాయకులు ఆకేపాటి ప్రతాప్ రెడ్డి, ఆదినారాయణ, శ్రీనివాసులు, శివ మణికంఠ, పలువురు ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గరుగుపల్లి గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఇడిమడకల హైమావతి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన ఇన్చార్జ్ చమర్తి

### ఇడిమడకల హైమావతి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన ఇన్చార్జ్ చమర్తి







రాజంపేట ఆగస్టు 6(మనం న్యూస్) : ఇటీవల పరమపదించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ గారి మాతృమూర్తి కీర్తిశేషులు హైమావతి గారి పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై హైమావతి గారి చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రాజు వెంట రాజంపేట నియోజకవర్గానికి సంబంధించిన పలువురు నాయకులు పాల్గొన్నారు.





## విద్యార్థులను ప్రోత్సహించే దిశగా శ్రీసాయి విద్యాలయ పాఠశాల యాజమాన్యం

రాజంపేట ఆగస్టు 6(మనం న్యూస్) రాజంపేట పట్టణంలోని శ్రీసాయి విద్యాలయ పాఠశాల డైరెక్టర్ అరవ రమణయ్య 2026-27 విద్యా సంవత్సరంలో స్టేట్ ర్యాంకులు సాధించిన ఇద్దరు విద్యార్థినులను సుకృతి, మనశ్విని - వీరు పదవ తరగతిలో 600 లకు 597 మార్కులు సాధించి పట్టణంలోనే ప్రథమ స్థాయిలో నిలిచారు. వీరిని కడప విమానాశ్రయం నుండి విజయవాడకు విమానంలో తీసుకొని వెళ్ళడం జరిగింది.

ఈ సందర్భంగా డైరెక్టర్ అరవ రమణయ్య మాట్లాడుతూ 10 వ తరగతిలో రాజంపేట పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను విమాన ప్రయంణం చేయిస్తామని తమ విద్యార్థులకు మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం ప్రథమ స్థానంలో నిలిచిన తమ పాఠశాల విద్యార్థినులను కె. మనశ్విని (597/600), జె సుకృతి (597/600) విమానంలో విజయవాడకు తీసుకొని బయలు దేరారు. ఇది కేవలం తమ విద్యార్థులను (ప్రోత్సహించడానికి మంత్రమే అని, గొప్పల కోసం కాదని పాఠశాల ప్రిన్సిపల్ . వి. వి. రేణుకాదేవి తెలిపారు.


ఈ సందర్భంగా కరెస్పాండెంట్ యస్. బాలరాజు, డైరెక్టర్లు . ఎ.రమణయ్య, టి. వేణుగోపాల్, పి.సి. చౌదరి, ప్రిన్సిపల్ వి.వి. రేణుకాదేవి, వైస్. ప్రిన్సిపల్ యం. భారతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.






# థర్మల్ పవర్‌ప్లాంట్ల కాలుష్య నియంత్రణకు కేంద్రం కఠిన చర్యలు

### రాజ్యసభలో ఎంపీ మేడా రఘునాధ రెడ్డి ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వ కీలక సమాధానం



రాజంపేట ఆగస్టు 6(మనం న్యూస్) రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం కీలక వివరాలను వెల్లడించింది.థర్మల్ పవర్ ప్లాంట్ల వల్ల కలిగే వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు, పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజారోగ్య రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం పలు కఠిన చర్యలను అమలు చేస్తున్నట్లు కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాజ్యసభలో తెలిపారు. కొత్త థర్మల్ పవర్ ప్లాంట్లు, విస్తరణ ప్రాజెక్టులకు జు:ఖా నివేదికతో పాటు ముందస్తు పర్యావరణ అనుమతి తప్పనిసరి. వ్రాజదీలు, ్రాజజలు పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నాయి.అధిక కాలుష్య పరిశ్రమలకు ాజజుమీా వ్యవస్థను తప్పనిసరి చేసి, ఉద్గారాల సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నారు.ూా2 ఉద్గారాల నియంత్రణకు కొత్త నిబంధనలు అమల్లో ఉన్నాయి.కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో ప్రత్యేక ఛెస్ట్ క్లినిక్‌ల ఏర్పాటు కోసం మార్గదర్శకాలు జారీ చేశారు.పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్య భద్రత అంశాలపై రాజ్యసభలో ప్రజల తరపున ప్రశ్నను లేవనెత్తిన ఎంపీ శ్రీ మేడా రఘునాధ రెడ్డి గారికి కేంద్ర ప్రభుత్వం సమగ్ర సమాధానం ఇవ్వడం విశేషం.



# జేబీ శ్రీనివాస్ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన టిడిపి నాయకులు రాజుకుంట నరసింహ

చిట్వేలి ఆగస్టు 6 మనం న్యూస్ ప్రతినిధి: అధికారం కోల్పోయి అసహనానికి గురైె కూటమి నాయకుల ఇండ్లపై మీడియా ముసుగులో వైసీపీ మూకలు దాడులు చేయడం హేయమైన చర్య అని చిట్వేలీ మండల టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ జేబీ శ్రీనివాస్ ఇంటిపై వైసిపి మూకలు చేసిన దాడి తీవ్రంగా బాధించిందన్నారు. గురువారం ఉదయం మీడియా ముసుగులో కొందరు గంజాయి మత్తులో జేబి ఇంటిపైకి వచ్చి దాడి చేయడం దుర్మార్గమైన చర్య అని ఈ ఘటనను రాజుకుంట నరసింహ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో గంజాయి, రౌడీయిజం వంటి ఘటనలను జరగకుండా కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. జేబీ శ్రీనివాస్ ని తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించినప్పటి నుంచి వైసీపీ నాయకులు ఓటమి భయంతో కుట్రలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పై అపకీర్తి తీసుకురావడమే లక్ష్యంగా ఇలాంటి ఘటనలను వైసిపి నాయకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. బాధితుల ఇంటిపై దాడి జరిగినప్పటికీ, జేబీ శ్రీనివాస్ అనుచరులే దాడి చేశారంటూ కొన్ని బులుగు మీడియాలు సాక్షి మీడియా, పలు యూట్యూబ్ ఛానెళ్లు తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు. వాస్తవాలను తెలుసుకొని నిర్ధారించుకొని వార్తలు ప్రసారం చేయాలని మీడియా ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. మీడియా ముసుగులో వ్యక్తిగత దాడులకు పాల్పడుతున్న వారిపై దృష్టి సారించాలని అధికారులను రాజుకుంట నరసింహ కోరారు.



## కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం

**– టీడీపీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి**

పెనగలూరు(ఆగస్టు 06),మనంన్యూస్:కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పెనగలూరు టీడీపీ మండల అధ్యక్షులు ఎంజర్ల నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం పెనగలూరు మండలం నారాయణ నెల్లూరు పంచాయితీలో "రెండేళ్ల అభివృద్ధి - నమ్మకం - సంక్షేమం" కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఎంజర్ల నారాయణ రెడ్డి ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేయడం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మొలకల మల్లికార్జున, తోట పిచ్చయ్య, మొలకల ప్రసాద్, పొన్న రమణయ్య మరియు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ సాగుపై రైతులు మొగ్గు చూపాలి

**– జిల్లా ఉద్యానాధికారి భాస్కర్**




పెనగలూరు( ఆగస్టు 06), మనంన్యూస్ : ఆయిల్ పామ్ సాగు పై రైతులు మొగ్గు చూపాలని తిరుపతి జిల్లా ఉద్యానశాఖ అధికారి భాస్కర్ తెలిపారు. గురువారం పెనగలూరు మండలం సాతుపల్లి గ్రామంలో జాతీయ తినదగిన నూనెల మిషన్ -- ఆయిల్ పామ్ పథకం కింద ఆయిల్ పామ్ సాగు విస్తరణపై ఉద్యాన రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైల్వే కోడూరు ఉద్యాన కళాశాల సహాయ ఆచార్యులు మరియు సబ్జెక్ట్ మ్యాటర్ స్పెషలిస్ట్ డా. చంద్ర మోహన్ రెడ్డి, రైల్వే కోడూరు ఉద్యాన అధికారి ఎం. వెంకట భాస్కర్, సువెన్ అగ్రో ఇండస్ట్రీస్ ప్రతినిధి కొండారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు గురించి రైతులకు వివరించి చెప్పారు.

## మాధవరంలో రేపు 'భూ పరిష్కార వేదిక'



సిద్ధవటం ఆగస్టు 6(మనం న్యూస్) సిద్ధవటం మండలంలోని మాధవరం శ్రీ కనకదుర్గ కళ్యాణమండపంలో రేపు రాజంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో 'భూ పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. భూ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను సమర్పించి పరిష్కారం పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు మాధవరం, సిద్ధవటం మండల పరిధిలో ప్రత్యేక ఆటో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమ వివరాలను ప్రజలకు తెలియజేస్తూ అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఆటో ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగముని రెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు నాగభూషణం నాయుడు, బూత్ కన్వీనర్ పొట్టా శివతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డీఎస్సీ అక్రమాలపై వైఎస్సార్‌సీపీ ఆగ్రహం



రైల్వే కోడూరు, ఆగస్టు 06, మనం న్యూస్
కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీలో చేసిన అవకతవకలపై బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం పట్టణంలోని టోల్గేట్ వద్ద ఉన్న స్థానిక గాంధీ విగ్రహం దగ్గర రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా రైల్వే కోడూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేదలు, రైతులు, రోజువారీ కూలీలు తమ పిల్లలను ఎంతో కష్టపడి చదివించుకుంటున్నారని, వారి కలలను కూటమి ప్రభుత్వం అక్రమాలతో తుంగలో తొక్కుతోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. డీఎస్సీ నిర్వహణలో జరిగిన అక్రమాలకు, మెరిట్ విద్యార్థులకు జరిగిన అన్యాయానికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కష్టపడి చదివించిన తల్లిదండ్రుల తమ పిల్లలు టీచర్, డాక్టర్, లాయర్, ఇంజనీర్, సైంటిస్ట్ లేదా చార్టర్డ్ అకౌంటెంట్ కావాలని తల్లిదండ్రులు లక్షల రూపాయలు అప్పులు చేసి చదివిస్తున్నారని ఎంతో పారదర్శకంగా జరగాల్సిన డీఎస్సీ ప్రక్రియను ఈ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని విమర్శించారు. క్వశ్చన్ పేపర్, ఆన్సర్ షీట్, మార్కుల విడుదల ప్రక్రియల్లో పారదర్శకత లోపించి విద్యార్థుల భవిష్యత్తును అడుక్కునే స్థితికి దిగజార్చారని ఆరోపించారు.
రాష్ట్రంలో డిస్టింక్షన్ వచ్చి, ప్రథమ ర్యాంకులు సాధించిన అర్హులైన విద్యార్థులను పక్కన పెట్టి, అధికార పార్టీకి చెందిన వ్యక్తులు తమ దగ్గర పనిచేసే వారికి అనుకూలంగా వ్యవహరించారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా, జీవో రాకముందే రెండేళ్ల ముందే స్పోర్ట్స్ కోటా పేరిట సంస్థలను సృష్టించి నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు కట్టబెట్టారని ధ్వజమెత్తారు. ప్రశ్నించిన అభ్యర్థులను బెదిరింపులకు గురిచేయడం వల్లే ఎంతో మంది అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై బాధ్యత వహించాల్సిన మంత్రి, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు, విద్యార్థుల తరపున వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మరియు వివిధ ప్రజా సంఘాల మద్దతుతో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించనునమని నీట్ నుంచి డీఎస్సీ వరకు జరిగిన అన్ని పరీక్షల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, మెరిట్ సాధించిన పేద విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని మాజీ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పంజం వేణుగోపాల్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి, ఓబులవారిపల్లి మండల కన్వీనర్ సాయి కిషోర్ రెడ్డి, పుల్లంపేట మండల కన్వీనర్ ముస్తాక్,సీనియర్ నాయకులు మాదినేని వెంకటరెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, అన్నమయ్య జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి రత్నమ్మ, జిల్లా కోఆప్షన్ సభ్యులు అన్వర్ భాష, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు,మాజీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, మాజీ సర్పంచ్ రామకృష్ణ, బుడిగి శివయ్య, మరియు వివిధ సంఘాల అనుబంధ అధ్యక్షులు కార్యదర్శులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు, యువకులు మేధావులు, విద్యార్థులు, మహిళలు, భారీగా పాల్గొన్నారు

## మెగా డీఎస్సీపై వైకాపా ఆరోపణలు పూర్తిగా అవాస్తవం

**టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్.**

**దమ్ముంటే జగన్ రెడ్డి డిఎస్సిపై చర్చకు సిద్ధమా – పోలి శివకుమార్**



రాజంపేట ఆగస్టు 6(మనం న్యూస్)
రాజకీయ ఉనికి కోసమే వైకాపా మెగా డీఎస్సీపై అనవసరమైన ఆరోపణలు చేస్తూ వివాదాలు సృష్టిస్తుందని టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద,బడుగు బలహీన వర్గాల నిరుద్యోగ యువతకు ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడాన్ని వైకాపా నేతలు జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలియజేసారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ మెగా డీఎస్సీ ప్రక్రియపై వైకాపా ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని పోలి శివకుమార్ తెలిపారు.
అంతేకాకుండా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో పారదర్శకంగా మెగా డీఎస్సీని నిర్వహించి వేలాది మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలను కల్పించామని పోలి శివకుమార్ చెప్పారు . కూటమి ప్రభుత్వంలో నిరుద్యోగులకు న్యాయం చేసే విధంగా ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారని, వైకాపా నేతలు ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని పోలి శివకుమార్ మండిపడ్డారు. డీఎస్సీ పై అనవసర రాద్ధాంతం చేస్తూ అలజడులు సృష్టిస్తూ వైకాపా రాజకీయ పబ్బం గడుపుతుందని.. ర్యాలీలు, ధర్నాలు చేయడం సిగ్గుచేటని అన్నారు. డీఎస్సీ పై వైకాపా తీరును ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులు, ప్రజలే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా వైసీపీ నేతలు సిగ్గు వదిలి రోడ్ల మీదకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు.వైకాపా లోని నేతలే డిఎస్సీపై జగన్ నిర్ణయానికి ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతకు రోడ్డులెక్కి నిరసనలకు దిగాలంటే జంకుతుంటే మరికొందరు అత్యుత్సాహం ప్రదర్శించడం విద్వత్తు లేని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం అవుతుందని పోలి శివకుమార్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు జగదాభి పాండురాజు, యువ నాయకులు చలపతి గౌడ్, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ ఆఫ్ ఇండియా దాఖలు చేసిన ఈ.పి. కొట్టివేత: కడప జిల్లా కోర్టు తీర్పు

సిద్ధవటం ఆగస్టు 6(మనం న్యూస్) కడప జిల్లా కోర్టు పరిధిలోని ఈ.పి. నెం. 567/2021 (యూనియన్ ఆఫ్ ఇండియా వర్సెస్ కే. కులాయప్ప) కేసులో జిల్లా కోర్టు కీలక తీర్పు వెలువరించింది. వాదప్రతివాదనలు ముగిసిన అనంతరం కేసులో వాస్తవాలను, చట్టపరమైన అంశాలను పరిశీలించిన గౌరవ న్యాయమూర్తి, గురువారం సదరు ఈ.పి.ని డిస్మిస్ (కొట్టివేస్తూ) చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ కేసులో ప్రతివాది (కే. కులాయప్ప) తరపున జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ (ఉచిత న్యాయ సహాయం) అడ్వకేట్‌గా నియమితులైన వీరబల్లి రాఘవేంద్రరావు (వి. రాఘవ) హాజరయ్యారు. చట్టపరిధిలో ప్రతివాదికి ఉన్న హక్కులను, కేసుకు సంబంధించిన సాంకేతిక, న్యాయపరమైన అంశాలను న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువెళ్లి బలమైన వాదనలు వినిపించారు. ప్రతివాది తరపున వినిపించిన వాదనలతో ఏకీభవించిన కోర్టు ఈ.పి.ని కొట్టివేసింది.?కాగా, అడ్వకేట్ వీరబల్లి రాఘవేంద్రరావు గతంలోనూ మండల, జిల్లా స్థాయి కోర్టుల్లో ఉచిత న్యాయవాదిగా పలు సంచలనాత్మక కేసుల్లో హాజరై ప్రతివాదులకు అనుకూలంగా తీర్పులు సాధించారని లీగల్ వర్గాలు తెలిపాయి. లీగల్ ఎయిడ్ ద్వారా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తూ వరుస విజయాలు సాధిస్తుండటం పట్ల పలువురు న్యాయవాదులు, సీనియర్ న్యాయ నిపుణులు ఆయనను అభినందించారు.
న్యాయవాది రాఘవేంద్రరావు మాట్లా డుతూ మండలంలోని ప్రజలు తన ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాదవరం గ్రామంలో తను అందుబాటులో ఉంటానన్నారు.సెల్ 9491009293



## ప్రజల ఇంటి గడప నుంచి ప్రజల గుండె వరకు తెలుగుదేశం పార్టీ ప్రయాణం

**చిట్వేలి మండలంలోనీ పలు గ్రామాల్లో డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి**

చిట్వేలీ ఆగస్టు 6 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా సీఎం రాచపల్లి, కెవిఆర్ పురం, నాగవరం వడ్డీపల్లి, దేమాంచుపల్లి, పోల్లోపల్లి, గరుగుపల్లి గ్రామాలలో గురువారం డోర్ టు డోర్ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్, కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి హాజరయ్యారు. తదుపరి డోర్ టు డోర్ కార్యక్రమంలో ప్రజలతో మమేకమై కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే డోర్ టు డోర్ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృధి కార్యక్రమాలపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఓపికగా విని వెంటనే పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు, రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం, తమకోసం నిరంతరం కృషి చేస్తున్న ముక్కా రూపానంద రెడ్డి కి పలు గ్రామాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పలు పంచాయతీలో పర్యటించి గ్రామ ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి యువ నాయకులు రాజుకుంట నరసింహ, టిడిపి నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ సంగరాజు రవి కుమార్ రాజు, ఏదోటి రాజశేఖర్ నాయుడు, శివప్రసాద్ రాజు, టిడిపి నాయకులు ఆకేపాటి ప్రతాపరెడ్డి, సూర్యల ధర్మయ్య, గిరిగా నాగయ్య, రంగయ్య, పాపయ్య, ఆదినారాయణ, డాక్టర్ మహేష్ రెడ్డి, విజయ్, గరుగుపల్లి సుబ్బరాయుడు, పోలోపల్లి నారాయణ, బత్యాల ఈశ్వరయ్య, వెంకట్ సుబ్బారెడ్డి, మంద నాగేష్, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు, పలు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మాధవరం 1లో భూ పరిస్కార వేదిక

**జిల్లా కలెక్టర్ రాక తాసిల్దార్ విజయ్ కుమార్**



సిద్ధవటం, ఆగస్టు 6 (మనం న్యూస్)
రెవెన్యూ భూ సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని సిద్ధవటం మండల తాసిల్దార్ విజయ్ కుమార్ పేర్కొన్నారు సిద్ధవటం మండలంలోని, మాధవరం, 1 బంగారు పేట గ్రామం లోని శ్రీ కనకదుర్గ కళ్యాణమండపంలో ఆయన గురువారం మాట్లాడుతూ రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ అర్జీలు సమర్పించి పరిష్కారం చేసుకోవాలని తెలిపారు శుక్రవారం జరగబోయే ప్రజా భూమి పరిష్కార వేదిక ఏర్పాటును పరిశీలించారు. జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, కడప ఆర్డీవో, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని భూ సమస్యల పరిష్కారం కొరకు సూచించిన కౌంటర్లలో అర్జీలు సమర్పించాలని ఒక నెల లోపల అర్జీ దారుని సమస్య పరిష్కారం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ఆర్ ఐ నరసింహ ప్రసాద్, వీఆర్వోలు , వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఎల్‌నినోపై అప్రమత్తంగా ఉండాలి

**రైతులకు అవగాహన కార్యక్రమాలు**

రైల్వే కోడూరు, ఆగస్టు 6, మనం న్యూస్ : ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వల్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు, అసమాన వర్షపాతం, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయ శాఖ మార్గదర్శకాల మేరకు శుక్రవారం నుండి కోడూరు మండలంలోని అన్ని గ్రామాలలో "ఎల్‌నినో అవగాహన ప్రచార కార్యక్రమం" నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక మరియు అనుబంధ శాఖల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, ఎల్‌నినో ప్రభావం మరియు పంటల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామాల వారీగా రైతులకు చైతన్యం తీసుకరానున్నారు. ఈ సందర్భంగా ఎల్‌నినో వంటి ప్రతికూల పరిస్థితులను తట్టుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయిలో ప్రదర్శనలు ఇవ్వనున్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని, శాస్త్రీయ మరియు ప్రకృతి సేద్య పద్ధతులు పాటిస్తూ పంట దిగుబడులను కాపాడుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

